కడప-అన్నమయ్య
ప్రభాత వార్త
గురువారం 19 ఫిబ్రవరి 2026

## పరిహార అటవీ భూమి తనిఖీ

బద్వేలు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :



పోరుమామిళ్ల మండలం ముసలరెడ్డిపల్లి గ్రామంలో ప్రతిపాదిత పరిహార అటవీ భూమిని బుధవారం ఉన్నతాధికారులు సంయుక్తంగా పరిశీలించారు. బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. చంద్రమోహన్, ప్రొద్దుటూరు ఉప అటవీ విభాగ అధికారి సునీల్ సంకేత్ గరుడ్ (ఐఎఫ్ఎస్), పోరుమామిళ్ల తహశీల్దార్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, బద్వేల్ సర్వే ఉప పరిశీలకుడు టి. రఘురామయ్య, పోరుమామిళ్ల అటవీ పరిధి అధికారి రామనాథరెడ్డి ఈ తనిఖీలో పాల్గొన్నారు. ప్రతిపాదిత భూమి స్థితిగతులను పరిశీలించిన అధికారులు, సంబంధిత అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలానికి చెందిన రెవెన్యూ, సర్వే మరియు అటవీ శాఖల సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఆస్పత్రి మార్చురీలోనే నిందితుడు కులవర్ధన్ మృతదేహం

### పోలీస్ కస్టడీ నుండి పరారై, చెరువులో శవంగా..

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.

కులవర్ధన్ మృతదేహం ప్రస్తుతం మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో అనాథ శవంలా పడి ఉంది. నిందితుడు చేసిన దారుణానికి అతడి కుటుంబ సభ్యులే అసహ్యం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. కులవర్ధన్ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు అతని బంధువులు ఎవరూ ముందుకు రావడం లేదు. కన్నబిడ్డ అని కూడా చూడకుండా, అతని ముఖం చూసేందుకు కూడా తల్లి నిరాకరించినట్లు సమాచారం. అతనితో తమకు ఎటువంటి సంబంధం లేదని, అతను చేసిన తప్పుకు తాము తలదించుకోవాల్సి వస్తోందని కులవర్ధన్ సోదరి ఆవేదన వ్యక్తం చేశారు.

### మున్సిపల్ సిబ్బందిచే అంత్యక్రియలు ...?

మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఎవరు ముందుకు రాలేదు. గురువారం ఉదయం వరకు ఎవరు ముందుకు రాకపోతే నిబంధనల ప్రకారం పోలీసులు పంచనామా పూర్తి చేసి, మున్సిపల్ సిబ్బంది ద్వారానే కులవర్ధన్ అంత్యక్రియలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. లేక బుధవారం అర్ధరాత్రి సమయంలో ఎవరైనా కుటుంబ సభ్యులు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు చేస్తారో లేదో చూడాల్సి ఉంది

# నేర సామ్రాజ్యానికి అడ్డాగా...

**అసాంఘిక కార్యక్రమాలకు కేరాఫ్‌గా ఈ ప్రాంతం**

**బెబేలెత్తుతున్న మహిళలు, సామాన్య ప్రజానీకం**

**కట్టడి చేయాలంటూ పోలీసులకు విన్నవిస్తున్న ప్రజలు**

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉంటున్న మదనపల్లెలో పెద్ద ప్రాంతంగా ఉంటున్న నీరుగట్టువారిపల్లె నేర సామ్రాజ్యానికి అడ్డాగా మారుతోంది. ఈ ప్రాంతం అసాంఘీక కార్యక్రమాలకు కేరాఫ్‌గా ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. నీరుగట్టువారిపల్లెలో నిత్యం జరుగుతున్న పలు అసాంఘీక కార్యక్రమాల పట్ల సామాన్య ప్రజలు, మహిళలు బెబెలెత్తుతున్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేయాలంటూ పోలీసులకు పలువురు విన్నవిస్తున్నారు. రెండు రోజుల క్రితం అభం, శుభం తెలియని ఏడాళ్ళ చిన్నారి రుషికప్రియను గంజాయి మత్తులో ఓ మానవ మృగంగా వ్యవహరించిన కులవర్ధన్ బాలికను కిరాతికంతా అత్యాచారం చేసి ఆపై హత్య చేసి నీటి డ్రమ్ములో ముంచిత్తెన ఘటన తెలిసిందే. ఈ ఘటనపై నీరుగట్టువారిపల్లె మహిళలతో పాటు మదనపల్లె నియోజకవర్గంలోని యావత్తు ప్రజానీకం ప్రజా ఆగ్రహానికి గురై నిరసనలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. నీరుగట్టువారిపల్లె పట్టు చీరల తయారీకి రాష్ట్రంలోనే పేరుపొందింది. అయితే నీరుగట్టువారిపల్లెలో అనంతపురం, కడపజిల్లాలో పాటు రాయలసీమకు చెందిన వివిధ ప్రాంతాల వారు ఇక్కడ నివాసాలు ఉంటూ వివిధ చేనేత మగ్గాలు వేయడం జరుగుతోంది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద టమెటా మార్కెట్‌యార్డు కూడా నీరుగట్టవారిపల్లెలోనే ఉండడం విశేషం. ఇతర ప్రాంతాలకు చెందిన ఈ ప్రాంతంలో నేర సామ్రాజ్యానికి అడ్డాగా మలుచుకొన్నారు. గతంలో అనేక హత్యలు, మానబంగాలు కూడా జరిగాయి. అప్పట్లో పోలీసులు తీవ్రంగా స్పందించి నీరుగట్టువారిపల్లెలో నివాసాలు ఉండాలంటే సరైన సమాచారం ఇచ్చి అద్దెకు దిగాలని యజమానులకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. అప్పట్లో కొద్దిగా శాంతిభద్రతలు కూడా అదుపులో ఉండేవి. అయితే మళ్లీ నీరుగట్టువారిపల్లెలో మట్కా, క్రికెట్ బెట్టింగులు, కోడిపందాలు, జూదం, వ్యభిచారాలతో పాటు గంజాయికూడా తీవ్ర స్థాయిలో ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా యువత గంజాయి మత్తులో జూదాలకు అలవాటుపడి బికారులుగా కూడా మారినట్లు పలువురు చెబుతున్నారు. అంతేకాకుండా గంజాయి మత్తులో నేరాలకు అధికంగా పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. గంజాయిని కట్టడి చేసి యువతను అదుపులో పెట్టాలని పోలీసులను పలువురు ప్రాదేయపడడం జరుగుతోంది. నీరుగట్టువారిపల్లెలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోతోందంటున్నారు. నీరుగట్టువారిపల్లె



నేర సామ్రాజ్యంపై పోలీసులు దేగకన్నువేసి ప్రతి ఇంటిని జల్లెడ పట్టి నేరాలను అరికట్టేందుకు ఉన్నత పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పట్టుచీరల వ్యాపార లావాదేవీలకు, టమోటా వ్యాపార లావాదేవీలకు బయట ప్రాంతాల నుంచి వేలాది మంది నీరుగట్టువారిపల్లెకు వచ్చిపోతుంటారు, నీరుగట్లువారిపల్లెతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కూడా పోలీసులు నిఘా ఉంచాలని పలువురు కోరుతున్నారు.

## కులవర్ధన్ ది ఆత్మహత్యే : జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లి

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.



చిన్నారి అత్యాచారం కేసులో నిందితులు కులవర్ధన్ ది ఆత్మహత్య అని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లి తెలిపారు. బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆగ్రహం వల్ల ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల్లో నిందితుడు తప్పించుకున్నాడు. అతని కోసం మేము తీవ్రంగా గాలించామన్నారు. చివరకు చెరువులో మృతదేహం లభ్యమైందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్ర, సిఐలు మహమ్మద్ రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, ఎస్సై మధు రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. చిన్నారి హంతకుడు మృతి చెందడంతో ఈ కేసులో ఒక అధ్యాయం ముగిసినట్లయింది.

## రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి

# ప్రత్యేక చర్యలు

**అసెంబ్లీలో మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి**

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో క్రీడా మౌళిక సదుపాయాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా యువతులు క్రీడల పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకునేందుకు అవసరమైన స్థలం ఉన్నందున క్రీడలను యువతకు మరింత చేరువ చేయాలన్నారు. ఇప్పటికే ఖేల్ ఇండియా పథకం ద్వారా మంజూరైన నిధులతో రాబోయే రోజుల్లో క్రీడా మౌళిక సదుపాయాల అభివృద్ధికి పనులు చేపట్టనున్నట్లు మంత్రి స్పీకర్ అయ్యన్నపాత్రులకు వివరించారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 20నెలల్లో క్రీడాభివృద్ధికి ఎంతో ఖర్చు చేశామన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా క్రీడల అభివృద్ధి కోసం రూ. 2వేలకోట్లు కేటాయింపుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తేవడం జరిగిందన్నారు. క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. క్రీడాపోటీల్లో ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసాపత్రాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు.

## బద్వేల్ వద్ద స్కూలు బస్సు-సరుకు ఆటో ఢీ

బద్వేలు , ఫిబ్రవరి 18 ప్రభాత వార్త

బద్వేల్ మండలం గుంతపల్లి-తిరువెంగళపురం మార్గమధ్యంలో స్కూలు బస్సు, సరుకు ఆటో పరస్పరం ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. గుంతపల్లి వైపు నుంచి విద్యార్థులను ఎక్కించుకుని బద్వేల్‌కు వస్తున్న స్కూలు బస్సును, బద్వేల్ నుంచి కోడిగుడ్లు తీసుకుని అంగన్వాడీ కేంద్రాలకు వెళ్తున్న సరుకు ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. స్కూలు బస్సు ముందు భాగం దెబ్బతిన్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఉపశమనం కలిగించింది. ఘటనపై స్థానికులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## మాతా శిశు మరణాల నివారణకు చర్యలు

కడప, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

జిల్లాలో మాతా శిశు మరణాల నివారణకు గైనకాలజిస్ట్ డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని పిజిఆర్ఎస్ హాల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెటర్నల్ డెత్ సర్వేలెన్స్ అండ్ రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాల నివారణ కు గైనకాలజిస్ట్ డాక్టర్లులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం ద్వారా సుఖ ప్రసవాలను ప్రోత్స హిస్తున్నదని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుప్రతులలో మరియుప్రైవేట్‌ఆసుపత్రులలో సుఖ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఇందుకుగానీ జిల్లాలోని గైనకాలజిస్టు డాక్టర్స్ అందరికీ ఒకరోజు అవగాహన సదస్సు ను నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిఎంఅండ్‌హెచ్ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మెటర్నల్ డెత్ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని, బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రులలో సుఖప్రసవాల కంటే సిజేరియన్ల ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతోందని అందుగల కారణాలను సమావేశంలో సమీక్షించారు. జిల్లాలో మెటర్నల్ డెత్ శాతం తగ్గుతోందని ,2025 మార్చి నుండి ఇప్పటివరకు ఎనిమిది డెత్‌లు జరిగాయని, ఈ డెత్ లకు గల కారణాలను కేసుల వారీగా సంబంధిత డాక్టర్లు సిబ్బందితో కలిసి కమిటీ సమీక్షించింది. ఈ సమావేశంలో డిఎంఅం డ్‌హెచ్ఓ డాక్టర్ నాగరాజు, డిఐఓ డా. ఉమామహేశ్వర కుమార్, జి జి హెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, డా. కే లక్ష్మీ సుశీల డాక్టర్ సునీల్, డాక్టర్ యాదవేంద్ర రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# జన జాతర గంగమ్మ జాతర

**గంగమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు**

**భక్తుల కోలాహాలం నడుమున ఊరేగింపు**

**లక్షలాది మంది భక్తులతో దారులన్నీ గంగజాతర వైపే**

**సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు**

లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 18 ప్రభాత వార్త

ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ దేవత జాతరకు, లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో అశేష భక్తజన సందోహంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బుధవారం ప్రారంభమైన గంగమ్మ దేవత జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా గంగమ్మ దేవత జాతర జన జాతర గ మారింది. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మ దేవత ను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ మొక్కుకున్నారు. ఊరూరా బోణాలుతో మొక్కులు చెల్లింపు ...కస్తూరిరాజుగారిపల్లె గ్రామం చాగలగుట్టపల్లె అమ్మవారిని పూజాది కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతుబలులను సమర్పించారు. జాగారంకు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. జాగారం కు వచ్చిన భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజుగారిపల్లె , ఎస్సికాలనీ, మార్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు , చౌటపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గౌడ్లు కళ్ళు



సాంగ్యంతో అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన మహిళలు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు. వరపడిన మహిళలకు సిద్దుల పూజ అనంతరం సిద్దుల ప్రసాదమును అందజేసి భక్తులకు అమ్మవారి సర్వదర్శనాన్ని కల్పించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాయచోటి మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్ లు పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని ,కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను

2వ పేజీలో

# కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**మార్చి 26 అంకురార్పణ, 27వ తేదీ ధ్వజావరోహణం: ఏప్రిల్ 1వ తేదీ సీతారామ కళ్యాణం:**



ఒంటిమిట్ట ఫిబ్రవరి.18 (ప్రభాతవార్త )

తిరుమల తిరుపతి దేవస్థానంల ఆధ్వర్యంలో మార్చి నెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం టిటిడి జెఈఓ వీరబ్రహ్మం అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన సీతారామ కళ్యాణం నిర్వహించు కళ్యాణ వేదిక వద్ద రామాలయం వద్ద నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన ఉన్నత స్థాయి అధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన బ్రహ్మోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ మార్చి 27వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అందు నిమిత్తం భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న భవిష్యత్తులో చేయాల్సి న అభివృద్ధి పనులపై చర్చించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. రామాలయం ముందు ఏర్పాటుచేసిన తాత్కాలిక వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి నిర్వహిస్తున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. రామయ్య సందర్శనార్థం ఆలయానికి వస్తున్న భక్తులకు టీటీడీ ఆధ్వర్యంలో పంపిణీ చేసే అన్న ప్రసాదాలు కూర్చొని ఆరగించేందుకు సౌకర్యవంతంగా టేబుల్, కుర్చీలను ఏర్పాటు చేయాలన్నాడు. ఆలయంలో నిర్వహిస్తున్న యాగశాల మరమ్మత్తులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. టీటీడీ ఆలయాల్లో శ్రీవారి సేవకులను ఏ విధంగా వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట రామాలయంలో కూడా సేవకులను వినియోగించుకోవాలన్నారు. ఆలయ ప్రాంగణ సమీపంలో ఫోటోల ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. శ్రీ సీతారామ కళ్యాణం రోజు వచ్చిన భక్తులకు అందించు స్వామివారి తలంబ్రాలు, అన్న ప్రసాదాల వితరణ 17 కౌంటర్లను, ప్రవేశ, నిష్కరణ గేట్లను పరిశీలించారు. కళ్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తేవాలన్నారు. కళ్యాణ వేదిక నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇవ్వాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. రామాలయం నుంచి కళ్యాణ వేదిక వరకు చెట్లను నాటాలన్నారు. వేదిక వద్ద వీఐపీలు బస చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కళ్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించారు. పలు సూచనలు ఇవ్వడం జరిగింది. భక్తులకు సౌకర్యవంతంగా క్యూ లైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, త్రాగునీటి సౌకర్యం తదితర ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సీతారామ కళ్యాణం అనంతరం రథం తిరిగేందుకు, ముఖ్యంగా మాడు వీధుల్లో చేస్తున్న మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులను ఆకర్షించే విధంగా పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలు, కటౌట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతంపై అన్ని విభాగాల నుంచి డిప్యూటేషన్ వేయాలన్నారు. నిపుణులైన వైద్యులచే ప్రథమ చికిత్స కేంద్రాలు, నాణ్యమైన మందులు, అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిర్విరామంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో పది రోజులపాటు నిర్వహించే శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను గ్రామాల్లో ప్రచార రథాల, కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదాలను, మజ్జిగ, మంచినీరు ప్యాకెట్లను ఎప్పటికప్పుడు అందించేందుకు సిబ్బందిని తయారు చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు, క్షేత్రస్థాయి, స్థానిక పోలీసులతో పలు శాఖ అధికారులతో సమన్వయం చెంది బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఎక్కడ కూడా చిన్నపాటి పొరపాటు కూడా ఉండకూడదన్నారు. భద్రత, వాహన నిలుపుదల ప్రదేశాలను ఒక ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాట్లు చేయాలని హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను, కవి సమ్మేళనాలను ఏర్పాటు చేయాలన్నారు. వాహన సేవలో ముందుగా కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు బృందాలుగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా కళ్యాణోత్సవంలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకోవాలన్నారు. ఆలయ జీర్ణోద్ధారణకు విశేషంగా కృషిచేసిన శ్రీ వావిల కొలను సుబ్బారావు కీర్తనలను పుస్తకాలలో ప్రచురించి భక్తులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఈ సత్యనారాయణ, ఎస్ ఈలు మనోహర్, నరసింహమూర్తి, వెంకటేశ్వర్లు, రవి, కుసుమ కుమారి, ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఆరోగ్య శాఖ అధికారి సునీల్, రఘునాథ్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నిందితుడు ఆత్మహత్య

కనసానివారిపల్లి చెరువులో లభ్యమైన మృతదేహం.



మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.

మదనపల్లి పట్టణంలో కలకలం సృష్టించిన ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియ హత్యాచారం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. పోలీసుల అదుపులో నుండి తప్పించుకున్న ప్రధాన నిందితుడు కులవర్ధన్, బుధవారం ఉదయం కురబలకోట మండలం కనసానివారిపల్లి చెరువులో శవమై తేలాడు. మదనపల్లి నీరుగట్టువారిపల్లిలో నివాసముంటున్న గోపీనాథ్, స్వర్ణలత దంపతుల కుమార్తె రిషిక ప్రియ సోమవారం అదృశ్యమై, హత్యాచారం కు గురైన విషయం తెలిసిందే. చిన్నారి ఇంటి ఎదురుగానే ఉన్న కులవర్ధన్ పాపపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసి మృతదేహాన్ని డ్రమ్ములో దాచిపెట్టినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. మంగళవారం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలో స్థానికులు పెద్ద ఎత్తున ఆగ్రహంతో పోలీసు వాహనంపైకి దూసుకొచ్చారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు నిందితుడిని అక్కడి నుండి తరలించే ప్రయత్నం చేశారు. ఆ గందరగోళంలో కులవర్ధన్ పోలీసుల నుండి తప్పించుకుని పరారయ్యాడు. నిందితుడి కోసం ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బుధవారం ఉదయం కనసానివారిపల్లి చెరువులో ఒక వ్యక్తి మృతదేహం తేలుతున్నట్లు స్థానికులు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, కులవర్ధన్ కుటుంబ సభ్యులను పిలిపించి మృతదేహాన్ని చూపించగా, అది కులవర్ధన్‌దేనని వారు నిర్ధారించారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చిన్నారి హత్య కేసు కు సంబంధించి మదనపల్లి పట్టణంలో మంగళవారం భారీ ధర్నా, ర్యాలీలు కొనసాగాయి. నిందితున్ని ఎన్కౌంటర్ చేయడం లేదా తమకు అప్పగించాలని ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేయడంతో వారికి భయపడి పారిపోయిన కులవర్ధన్ తనకు శిక్ష తప్పదని భావంతో చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# జన జాతర గంగమ్మ జాతర

ఉగ్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ.300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాతలు కడప సూర్య ఆసుపత్రి వైద్యులు దీనకర్ రెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, చైర్మెన్ సోడి వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షుడు మదన్మోహన్, అర్చకులు ఆదిములం రామచంద్ర, ఉపాధ్యాయులు నందలూరు శివశంకర్ రెడ్డి లు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి అంగల్లు ,శీతల పానీయాలు దుకాణాలు తో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. డి.ఎస్.పి కృష్ణమోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ , లక్కిరెడ్డిపల్లె ఎస్సై డి. శోభ ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండలు తీవ్రత మొదలవడం తో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ట్యాంకర్లను ఏర్పాటు చేసి భక్తుల కు తాగునీటి సౌకర్యం కల్పించారు. రెండు డ్రోన్, 20 సీసీ కెమెరాలు నిఘా లో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. మొక్కులు ఉన్నవారు అమ్మవారికి బోనాలు సమర్పించడంతోపాటు తలనీలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు, మహిళలు పాల్గొన్నారు.గంగమ్మ దేవతకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత కి బుధవారం రాత్రి మంత్రి సోదరుడు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, చైర్మెన్ వెంకటేశ్వర్లు, పూజారులు చంద్ర, గంగయ్య, రెడ్డిశేఖర్ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో మంత్రి సోదరునికి స్వాగతం పలికారు.గంగమ్మ దేవతని దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మదన్మోహన్, రామాపురం మండల అధ్యక్షుడు సురేంద్రా రెడ్డి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.
















## అధ్యక్షులుగా నవీన్‌కుమార్‌రెడ్డి

రామసముద్రం, ఫిబ్రవరి 18ప్రభాత వార్త



మండలం, ఎలకపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా గ్రామాలలో బలోపేతం కోసం గ్రామ కమిటీ నిర్మాణం కొరకు మండల పరిశీలకుడు తట్టి శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంఎంపి రమణా రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ చరణ్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా మట్టి ఎద్దుల నవీన్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోతల వెంకటరమణా రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి బాధ్యతలను అప్పగించిన వైయస్సార్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు, జిల్లా బీసీ నాయకులు తిమ్మయ్య, మండల బీసీ నాయకులు రెడ్డి వీరే గౌడ్, మండల యూత్ కన్వీనర్ బాలాజీ, విశ్వనాథ్ రెడ్డి, విజయారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, దినేష్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మల్లెల సుబ్రహ్మణ్యంరెడ్డి, డైరీ విజయ్,యస్. రవి, రమణారెడ్డి, వేణుగోపాల్, సోముశేఖర్, శంకర్ గౌడు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## రిషికప్రియకు క్యాండిల్ ర్యాలీతో నివాళి

మదనపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



చిన్నారి రిషికప్రియకు నివాళి అర్పిస్తూ బుధవారం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నీరుగట్టువారిపల్లె జ్యోతిరావ్ పూలే విగ్రహం నుంచి కాట్లాటపల్లె రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాలు పాల్గొన్నాయి. గంజాయిని అరికట్టాలి, రిషికప్రియ కుటుంబానికి న్యాయం చేయాలి అంటూ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సీఐటియు కోశాధికారి హరిశర్మ, అంగన్ వాడీ యూనియన్ నాయకులు మధురవాణి, గంగాదేవి లు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలను నిర్మూలించడం లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రిషికప్రియ హత్య గంజాయి మత్తులో జరిగిందని గుర్తు చేశారు. నాయకులు, అధికారులు స్వలాభం కోసం గంజాయి నిర్వాహకులను, మద్యం దుకాణాదారులను పెంచిపోషిస్తున్నారని ఆరోపించారు. మహిళలు, బాలికలపై అఘయిత్యాలు పెచ్చుమీరిపోతున్నాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల వ్యవధిలో మహిళలు, బాలికలపై ఎనిమిది అత్యాచారాలు, హత్యలు జరిగాయని ఆరోపించారు. ముఖ్యంగా నీరుగట్టువారిపల్లె నెంబర్లాట, మట్కా, పేకాట వంట జూదాలు తారా స్థాయికి చేరాయని, యువత మత్తుకు బానిసై దారుణాలకు ఒడిగడుతోందన్నారు. ప్రస్తుతం పాలనలో మహిళలు, బాలికలు బయట తిరగాలంటేనే భయపడే రోజులు ఉన్నాయన్నారు. ఓ మహిళ హోమ్ మంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఇలాంటి అకృత్యాలు నిత్యం చోటు చేదుకుంటుంటే అరికట్టాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రిషికప్రియ హత్య తోనైనా ప్రభుత్వం స్పందించి మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా తగు పడిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, మల్లీశ్వరి, ఐద్వా నాయకురాలు రెడ్డిప్రసన్న, హమాలీ వర్కర్స్, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

## సహకరించండి

దువ్వూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

సచివాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మాసనపల్లెలో స్వచ్ఛ రథం కార్యక్రమం కింద తడి చెత్త, పొడి చెత్త అలాగే పనికిరాని వస్తువులను తీసుకొని వాటికి సరిపడ నగదును ఇచ్చే విధానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామంలో కుటుంబ సర్వే చేస్తున్నారని సిబ్బంది ఆ సర్వే కొరకు వచ్చినప్పుడు అన్ని రకాల డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకొని వాటిని అందజేస్తే నాణ్యమైన సర్వే చేస్తారన్నారు. దీని ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయన్నారు.

## చైర్మన్‌ను కలిసిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



జిల్లా రైతుల సమస్యలపై చర్చించేందుకు కడప జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. రైతులకు బ్యాంకింగ్ సేవలు సులభతరం చేయడం, పంట రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడం, ఆర్థిక సహాయ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. రైతుల అభ్యున్నతికి బ్యాంక్ అధికారులు సహకరించాలని కిసాన్ మోర్చా నాయకులు కోరగా, చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



స్థానిక కొత్త మార్కెట్ ఇస్కాన్ టెంపుల్ దగ్గర బిక్షయాటన చేస్తు గుర్తు తెలియని వ్యక్తి మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు లేకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ని సంప్రదించగా వారు స్పందించి హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రసిడెంట్ మునీంద్ర, నరేంద్ర, గంగాధర్. కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్. తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

పొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ సిబిఐటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనదని. 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారని ఇది ఒక ఆదర్శనీయమైన సేవా కార్యక్రమమని సిబిఐటి చైర్మన్ జయ చంద్ర రెడ్డి ఆశీస్సులతో నిర్వహించడం విద్యార్థులలోని సామాజిక స్పృహను ప్రస్ఫుటం చేసిందని సిబిఐటి యాజమాన్యం డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపల్ శృతి,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగార్జున అధ్యాపక బృందం విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారవంతమైన సామాజిక సేవ బాధ్యతను నేర్పించడం అభినందనీయమని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కె గోపాల్ రోటేరియన్స్ జాకీర్ అహ్మద్ కే రవికుమార్ రెడ్డి జి శ్రీధర్ శర్మ దొంతు బాలాజీ పెంచలయ్య పాలగిరి ఖాదర్ బాషా వంక దార నరసింహులు సంజీవ రాయుడు సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధిలో శ్రామికులకు పనులు కల్పించండి

దువ్వూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకంలో శ్రామికులకు పనులు కల్పించాలని ఎంపిడిఓ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల చివరిలో సామాజిక తనిఖీ బృందంతో సోషల్ ఆడిట్ సభ జరుగుతుందని ఆ సభలో ఏవైనా లోటు పాట్లు ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో శ్రామికులకు పనులు కల్పించే విధంగా చూడాలన్నారు. ఉపాధికి సంబంధించిన రికార్డులను కూడా సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో విచారణ

సిద్ధవటం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



తమ కొడుకు నుంచి ప్రాణ హాని ఉందని తమకు రక్షణ కల్పించాలని తల్లి, సోదరి బుధవారం కడప డిఆర్ఓ విశ్వేశ్వ రావును వేడుకున్నారు ఈ సమస్యపై బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. బాధితులు తల్లి మాడ పార్వతమ్మ, చెల్లెలు లక్ష్మి మాట్లాడుతూ తన కొడుకు బాలాజీ మద్యానికి బానిసై నన్ను, నా కూతురు లక్ష్మిని వేధించేవారన్నారు. ఈ విషయమై గతంలో కడప ఎస్పీకి, సర్వోన్నత అధికారికి, డి.ఎస్.పి కి ఒంటిమిట్ట సిఐ కి ఫిర్యాదు చేసామన్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగకపోవడంతో ఇటీవల కడప డిఆర్ఓ విశ్వేశ్వరరావుకు ఫిర్యాదు చేశామని దీనిపై బుధవారం సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు ఈ విషయమై బాధితులకు న్యాయం చేయాలని డిఆర్ఓ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ బాబు ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీవిద్య, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ చేయడంలో ఆంతర్యం ఏంటి

కలసపాడు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు చేపట్టడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి లాజరస్ పేర్కొన్నారు. ఒక సామాజిక తనిఖీ చేసేటప్పుడు ప్రతి గ్రామంలో డప్పు ద్వారా దండోరు వేపించి ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని, అయితే ఇవన్నీ వది లేసి ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తనిఖీలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇవి బయటకు వస్తుందనే ఉద్దేశంతో గుట్టు చప్పుడు కాకుండా ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసేలా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## శక్తి యాప్ ప్రతి విద్యార్థినీ డౌన్‌లోడ్ చేసుకోవాలి

పులివెందుల, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :

ప్రతి విద్యార్థిని తమ మొబైల్ ఫోన్లలో 'శక్తి' యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎస్సై మధుసూదన్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు 'శక్తి' యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మహిళలు శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించిందని తెలిపారు. భద్రతాపరమైన సమస్యలు ఎదురైనప్పుడు ఈ యాప్ ద్వారా సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తక్షణ సమాచారం చేరి రక్షణ పొందవచ్చని వివరించారు.వైస్ ప్రిన్సిపాల్ డా. సి. బాలనారాయణ మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి యాప్‌ను నిరక్ష్యంగా వాడకూడదని హెచ్చరించారు. తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని ఫోటోలు షేర్ చేయడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని జాగ్రత్తలు అవసరమని సూచించారు.వర్క్‌షాప్ కోఆర్డినేటర్, తెలుగు విభాగాధిపతి డా. కె. విజయలక్ష్మి మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ముందంజలో ఉన్నారని, స్వీయ రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన ఇటువంటి యాప్‌లు ఉపయోగకరమని తెలిపారు. సచివాలయం మహిళా పోలీస్ విజయలక్ష్మి విద్యార్థినులతో కలిసి శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించి వినియోగ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి యు. శ్రీనిత, డా. రమీజా, హేమావతి, ప్రవల్లిక, ప్రభావతి, మస్తాన్ బి, వాణి, ప్రశాంతి, సువర్ణ, కరిష్మా తదితరులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

కడప క్రైం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

కడప వన్‌టౌన్ ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం సాయంత్రం నగరంలోని రాజారెడ్డివీధిలో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీట్‌బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక దరించాలని సూచించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనోవేదన లాంటి దుస్థితి ఎవరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకరించాలని ఎస్సై అమర్‌నాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఆర్ఐటీ-హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌ల మధ్య ఎంఓయూ

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొద్దుటూరు, హెచ్‌సీఎల్ టెక్ చెన్నైల మధ్య సర్టిఫైడ్ కోర్సెస్, ఇంటర్నెషిప్, జాబ్ సంసిద్ధత, ప్రాజెక్ట్స్, ప్లేస్‌మెంట్స్ మరియు అకాడమిక్ ప్రోగ్రాం విద్యార్థులకు కల్పించడానికి బుధవారం చెన్నైలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ ఎస్ఎంటీ శివశంకర్, రీజనల్ హెడ్ వినోద్, సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొద్దుటూరు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కల్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డిల సమక్షంలో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా మా కళాశాల విద్యార్థులకు మెండుగా ఉద్యోగ అవకాశాలు లభించడానికి అవకాశాలు ఉంటాయని కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి తెలపడానికి గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు

పులివెందుల, ఫిబ్రవరి 18 , ప్రభాతవార్త :



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో అనధికార లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ ప్రజలను హెచ్చరించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా కొత్తగా అనధికార లేఔట్లు ఏర్పడకుండా కఠిన చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే 30.06.2025 లోపు ఏర్పడిన అనధికార లేఔట్లలో ఉన్న ప్లాట్లు 23.04.2026 లోపు క్రమబద్ధీకరణ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వార్డు పట్టణ ప్రణాళికా కార్యదర్శులకు ఆదేశించారు. అక్రమ లేఔట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవని, అలాగే అలాంటి లేఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించ బడవని స్పష్టం చేశారు. ప్రజలు ప్లాట్ కొనుగోలు చేసే ముందు సంబంధిత అధికారు లతో ధృవీకరించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి**

ఎం.వెంకటేశ్వర్లు S/o మేకల తిరుపాలు, డోర్ నెంబర్ 5/56, ముత్తరాసుపల్లె, చిన్నచౌకు, కడప సిటీ, వైఎస్ఆర్ జిల్లా.

సర్వే నెంబర్. 683/3 (1) Doc No. 5479/ 1977, (2) Doc No 65/1977. లింకు డాక్యుమెంట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన యడల పై ఉన్న అడ్రస్‌కి తెలియజేయగలరు. ఫోన్ నెంబర్. 7893989981.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 214 of 2023 in LA No. 88 of 2022 in OS. No 277 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 215 of 2023 in I.A No. 89 of 2022 in OS. No 278 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 216 of 2023 in I.A No. 90 of 2022 in OS. No 279 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 217 of 2023 in I.A No. 91 of 2022 in OS. No 280 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 218 of 2023 in I.A No. 92 of 2022 in OS. No 281 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 219 of 2023 in I.A No. 93 of 2022 in OS. No 282 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 220 of 2023 in I.A No. 94 of 2022 in OS. No 283 of 2022
Between: R. Anil Kumar ...Petitioner/Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others ...Respondents/Respondents/ Defendants
To, Sri. VANGALA RAMI REDDY S/O VANGALA CHINNA THIMMA REDDY Aged 48 Yrs Occ: Business R/o H.No 1/5, J. Kottalepalle, Jangalapalle, Peddamudium Mandal, Cuddapah District. A.P. (Respondent No. 6)
NOTICE
Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned un-served. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.
Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"By order of the court"
M/s TEKULA MAHESHWAR RAO ADVOCATES
# Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

## ఆస్తుల పరిరక్షణలో సమిష్టికృషి అవసరం

చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పంచాతీలకు చెందిన ఆస్తుల సంరక్షణకు సమిష్టి కృషి అవసరమని ఎంపిడిఓ లీలామాధవి అన్నారు. బుధవారం స్థానిక పరిపాలనా భవనంలో మండల స్థాయి గ్రామపంచాయతీల


ప్రసంగిస్తున్న ఎంపిడిఓ లీలామాధవి

ఆస్తుల రక్షణకు రెవిన్యూ, పంచాయతీ అధికారులతో సమావేశం జరిగింది. పంచాయతీలలో కార్యదర్శి, మండలస్థాయిలో ఎంపిడిఓలు పరిరక్షణ కమిటీలకు ఛేర్మన్లుగా వ్యవహరిస్తారన్నారు. ఉమ్మడి భూముల వివరాలు పంచాయతీ ఆస్థి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో ఎవరైనా భూములను ఆక్రమించి వుంటే నోటీసులిచ్చి స్పందించక పోతే తొలగించాలన్నారు. లేఔట్ల విషయంలో నిబంధనలు పాటించకుండా రద్దు పరచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీలకు చెందిన భూముల సంరక్షణపై అవగాహన కల్పించారు. రెవిన్యూ, పంచాయతీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు : తహాశీల్దార్

చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తహాశీల్దార్ భూపతి పార్వతి హెచ్చరించారు. మండలంలోని కాటిపేరి పంచాయతీలో గల సర్వేనంబర్లు 1, 2, 3, 67, 40లలో గల 198.89ఎకరాల సిజెఎఫ్


బోర్డును ఏర్పాటు చేసిన అధికారులు

ఎస్, ప్రభుత్వ భూమిలో ఇదివరలో పట్టాలు మంజూరు చేశారనీ, ఆయా పట్టాలు రద్దు పరచడం జరిగిందన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎవరూ ప్రవేశించరాదన్నారు. ఈమేరకు రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో బోర్డును ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు కాడి ఎద్దులు మృతి.

కాశినాయన ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

బాలాయపల్లి గ్రామము నాగేళ్ల వెంకటేశ్వరరెడ్డి పొలానికి 11 కెవి విద్యుత్ కరెంటు వైర్లు పెట్టడంతో విద్యుత్ షాక్‌తో నాగేళ్ల పుల్లారెడ్డి రెండు ఎద్దులు మృతి చెందాయి. సంఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపడుతున్న కాశినాయన పోలీసులు.



## పేద మహిళకు సహాయం

కాశినాయన ఫెబ్రవరి 18 ప్రభాతవార్త:

బాలాయ పల్లెలో "రెక్కాడితే కానీ డొక్కాడని" నిరుపేద కుటుంబం ఎంబడి బాలనాగమ్మది. భర్త పేరు ఓబయ్య, వీరికి నలుగురు సంతానం. అందరికి వివాహాలు అయ్యి ఎవరి జీవితాలు వారివి అయ్యాయి. ప్రస్తుతం ఈ వృద్ధ దంపతులు ఇద్దరూ ఒక పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. ఏ పనికి వెళ్లలేని పరిస్థితి ఓబయ్యది. ఈ విషయాన్ని గ్రామస్తులు ద్వా



రా తెలుసుకున్న మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖరాచారి స్పందించి నిత్యావసర సరుకులు, చీరలు, బట్టలు సహాయం చేయడం జరిగింది. మరికొందరు దాతలు ముందుకు వచ్చి పూరి గుడిసెలో నివాసం ఉంటున్న ఆ వృద్ధ దంపతులకు గృహ ఏర్పాటుకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్ర శేఖరాచారి తెలపడం జరిగింది.

## తాగునీటి సమస్యల పరిష్కారానికి పెద్దపీట

తంబళ్లపల్లె ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ః

మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధుల సమస్య లేదని యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు సూచించారు.



బుధవారం ఆయన తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్‌డిఓ అమర్నాథ్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్షించారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్‌లో చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై సంతృప్తి చెంది అభివృద్ధి పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అదేవిధంగా తంబళ్లపల్లెలో ఓవర్ హెడ్ ట్యాంక్, మల్లయ్య కొండపై మరుగుదొడ్ల నిర్మాణాలు, తంబళ్లపల్లె మండల కేంద్రంలో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వినోద్‌కుమార్‌కు సూచించారు. మండలంలో తాగునీటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పర్యటన చేసి ప్రజలకు అవసరమైన పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్, ఏఈఈ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలకు జెండర్ ఓ పరిష్కార వేదిక

తంబళ్లపల్లె ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ః

మహిళల సమస్యల పరిష్కారానికి జెండర్ రిసోర్స్ సెంటర్ ఓ పరిష్కార వేదిక కానున్నట్లు డిఆర్డిఏ పీ.డి నాగేశ్వరరావు సూచించారు.



ఆయన బుధవారం ఐకెపి కార్యాలయంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం గోపిదిన్ని వద్ద క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ జెండర్ రీసర్చ్ సెంటర్ ద్వారా మహిళలు తమ సమస్యలతో పాటు బాల్య వివాహాల అరికట్టడం, బాలికల విద్యాభివృద్ధికి సహకరించడం, బాలికలు తమ హక్కులను కాపాడుకోవడం, మహిళా సంఘాల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. ప్రతి గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ జెండర్ లో ఇంప్రూవ్ ప్రొఫైల్ యాప్ ద్వారా ఈనారి సి ఆర్ పి, మండల సమాఖ్య అధ్యక్షురాలు తో పాటు ఐదు మంది ఈసీ సభ్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని మహిళా సంఘాలు ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట డిపిఎం ధర్మరాజు, ఏపీఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతి, సిసిల్ కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే సన్మానం

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

రాష్ట్ర విద్యా, ఐటిశాఖామంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఘనంగా సత్కరించారు. విజయవాడలోని ఉండవల్లిలో మంత్రి నారాలోకేష్ ఇచ్చిన విందుకు ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఆయన తనయుడు జునైద్‌లు మంత్రికి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి అందరిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు మంత్రి గిఫ్ట్ బహుకరించారు.


మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

## రక్తదాన శిబిరం విజయవంతం

వైవీయూ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

మనం ఇచ్చే రక్తం ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి జీవం పోస్తుందని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం, రిమ్స్ బ్లడ్ బ్యాంక్




సంయుక్త ఆధ్వర్యంలో వైవీయూ హెల్త్ సెంటర్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన రక్తదానం చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఆరోగ్య వంతులైన వారు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. 46 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ అందజేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ భార్గవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## వీఆర్వోల సమస్యలపై డిటికి వినతి పత్రం

ముద్దనూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

గ్రామ రెవెన్యూ అధికారులు రీ సర్వే ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ భవ



నంలో డిప్యూటీ తహసిల్దార్ వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియలో భాగంగా గ్రామ రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల కంటే ముందుగా ఫీల్డ్‌కు వెళ్లవలసి ఉండగా వీఆర్వోలకు యాప్ నందు ముందుగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవడానికి అవకాశం లేకపోవడం వలన గ్రామ రెవెన్యూ అధికారులను ఇతర గ్రామాలలో రి సర్వే పనులకు ఆదేశించి ఉన్నందున గ్రామ సర్వేయర్ల మాదిరి రి సర్వే అటెండెన్స్ నందు అథర్ ఆప్షన్ ఉన్నట్టుగా వీఆర్వోలకు మినహాయింపు ఇవ్వాలని గ్రామ రెవెన్యూ అధికారులు గ్రేడ్ 2 మరియు గ్రామ సర్వేలకు లైన్ డిపార్ట్మెంట్ అయినా రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా సాలరీ ఇచ్చే విధంగా తహశిల్దార్ డిడిఓ ద్వారా అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సిబ్బంది, రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న

సుండుపల్లె, పిబ్రవరి 18, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జిల్లా పరిషద్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీ నందు చదువుచున్న విద్యార్థులకు బుధవారం రైటింగ్ ప్యాడ్, రెండు పెన్‌లు 150 మందికి మడితాడు గ్రామం బాలిరెడ్డి



గారిపల్లిలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు నంద్యాల. వెంకటసిద్దయ్య (ఎస్జీటీ), ప్రధానోపాధ్యాయురాలు షకీరా బేగం ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా షకీరా బేగం మాట్లాడుతూ విద్యార్థులకు పాడ్స్, పెన్స్ ఇచ్చి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో మీరు పాలు పంచుకోవడం మాకు ఎంతో సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు నాగార్జున, దేవల నాయక్, రమణ, దేవనాథరెడ్డి నాగేంద్రబాబు, హరి, విజయ్‌ప్రసాద్, శీను, శంకర్, నాగరాజు హాజరయ్యారు.

## 580 మార్కులు సాధించే లక్ష్యం ఛేధించాలి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ః

మోడల్ స్కూల్‌లోని ప్రతి టెన్త్ క్లాస్ విద్యార్థి 580 పైగా మార్కులు సాధించే లక్ష్యంతో పట్టుదలతో చదవాలని స్పెషల్ ఆఫీసర్ డిఎల్డిఓ అమరనాథరెడ్డి సూచించారు. బుధవారం



ఆయన టెన్త్ విద్యార్థుల విద్యా విధానంపై విద్యార్థులతో ముఖాముఖి అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. విద్యార్థులు తమ సమస్యల నివృత్తికి ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. టెన్త్‌లో సత్ఫలితాలు సాధించి తద్వారా ఉన్నత విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితబోధ చేశారు. ఎంఈఓ త్యాగరాజు, ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యానికేతన్ విద్యార్థులు

రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ః

విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో జూనియర్ లెవెల్ 4లో రాష్ట్ర స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు సాధించినట్లు శ్రీ విద్యానికేతన్ కస్పాండెంట్ ప్రభాకర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. తృతీయ స్థానంలో నాలుగవ తరగతి విద్యార్థి శివ చైత్రిత ,



మూడవ తరగతి విద్యార్థి జేతిన్ చంద్రరాజు నిలిచారు. రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ అపుస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమణా రెడ్డి చేతులు మీదుగా విజయవాడలో విద్యార్థులు అవార్డులు అందుకొన్నారు. బుధవారం రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన విద్యార్థులను శ్రీవిద్యానికేతన్ కరస్పాండెంట్ అబ్బూరి ప్రభాకర్ నాయుడు, ప్రిన్సిపల్ ఎల్. సుప్రియ అధ్యాపకులు అభినందించారు.

## గిరిజన గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పెద్దమండెం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండలంలోని రామా నాయక్ తండా బండ కింద తండా దట్టే నాయక్ తండలలో సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్ అన్నారు. బుధవారం తాండూరులో పర్యటించి మారెమ్మ తల్లి సఫలమ్మ తల్లి దేవాలయాలకు నీటి పైపులు ఏర్పాటు చేసి మంచినీటి సమస్య తీర్చా



లని కార్యదర్శి లక్ష్మీ ప్రసన్నకు తెలిపారు భక్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాత్రివేళల్లో విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వరి తగతిన విద్యుత్ పళ్ళు ఏర్పాటు చేసి ఎల్ఈడి బలువులను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాల్లో పరిశుద్ధంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్ బూత్ కమిటీ కన్వీనర్ దేవేంద్ర నాయక్ నారాయణ తులసి రవీంద్ర అన్నయ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని ఇంట్లో భారీ చోరీ

### 12 లక్షలు విలువ చేసే బంగారు నగదు గల్లంతు

రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం వెనక ఉన్న ఛత్రపతి శివాజీ నగర్ వీధిలో మంగళవారం రాత్రి గుత్తి తెలియని దుండగులు ఇంట్లో ప్రవేశించి భారీ చోరీకి పాల్పడ్డారు. 20 వేలు నగదు, 8 తులాలు బంగారు నగలు



దోచుకెళ్ళారు. మూలి శ్రీనివాసులు రెడ్డి అనే కుటుంబం ఇంటికి తాళం వేసి ఊరెళ్ళిన సమయంలో చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీస్ జాగిలాలు, క్లూస్ టీం తో చేరుకున్న ఇంటిని పరిశీలించాయి. రాజంపేట పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిందితుడి అంతం ధర్మం గెలించింది

### చిన్నారి ఆత్మకు పాక్షిక శాంతి : బివైఎస్

మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

చిన్నారి రుషిక్రప్రియ అత్యాచారం హత్య కేసులోని నిందితుడు కులవర్ధన్ మృతి చెందడంపై ధర్మం గెలిచిందని, చిన్నారి ఆత్మకు పాక్షికంగా శాంతి కలిగిందని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్‌కుమార్ తెలిపారు. బుధ


మాట్లాడుతున్న దృశ్యం

వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నీరుగట్టువారిపల్లెలోని ఏడేళ్ళ పసిపాపను కిరాతకంగా చంపిన మృగాడు కులవర్ధన్‌కు ప్రకృతి ప్రసాదించిన శిక్ష అన్నారు. చట్టం తనపని తాను చేయడంలో ఆలస్యం చేసిందేమోకాని ఆ దేవుడు మాత్రం ఆయనకు శిక్ష విధించడంలో ఆలస్యం చేయలేదన్నారు. అంగళ్ళు సమీపంలోని కనసానివారిపల్లె చెరువులో ఆయన శవమై తేలడం ప్రకృతి ఇచ్చిన తీర్పుగా పేర్కొన్నాడు. నిందితుడు చనిపోయిన మాత్రానా ఈ కేసు ముగిసిందని పోలీసులు బావించకూడదని మదనపల్లెలో గంజాయి యదేచ్ఛగా కొనసాగుతోందని గంజాయి నియంత్రణకు బహుజన యుసేన పోరాటం చేస్తుందన్నారు. పోలీసులు స్పందించి నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

## బాలికకు వీరబల్లిలో అంత్యక్రియలు

రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మదనపల్లెలో దారుణ హత్యాచారానికి గురైన బాలిక అంత్యక్రియలు వీరబల్లి మండలం రాగిమానుదిన్నెలో బుధవారం జరిగాయి. అంత్యక్రియలకు హాజరైన టీడీపీ నేతలు సుగవాసి ప్రసాద్ బాబు, చమర్తి జగన్మోహన్ రాజు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. దహన సంస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్


అంత్యక్రియలలో జగన్మోహన్ రాజు

రాజు, గ్రామ ప్రజలు, రూరల్ సీఐమస్తాన్, వీరబల్లి ఎస్ఐసుస్మిత, పెద్ద సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యక్షులుగా వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా గురుప్రసాద్

రామసముద్రం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి, కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ, కూటమి ప్రభుత్వం పార్టీ నాయకులపై అవలంబిస్తున్న అరాచక పాల



నను రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామ కమిటీ నిర్మాణాలను చేపట్టి అధ్యక్షులు ఎన్నుకుంటున్న సందర్భంగా బుధవారం మండలంలోని కమ్మవారి పల్లి, నారిగానిపల్లి గ్రామ పంచాయతీలలో అధ్యక్షులను మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, ఎంపీపీ రమణారెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా కే వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా గురు ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా కె. రమేష్ కె. రాంబాబు, కె.చల్లా శ్రీనివాసులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు, జిల్లా బీసీ నాయకులు తిమ్మయ్య, మండల బీసీ నాయకులు రెడ్డి వీరే గౌడ్, మండల యూత్ కన్వీనర్ బాలాజీ, విశ్వనాథ్ రెడ్డి, విజయారెడ్డి, మల్లెల సుబ్రమణ్యంరెడ్డి, ఆర్. రెడ్డప్ప, సి.వెంకటరమణ, వెంకటప్ప, కె. కృష్ణమూర్తి, ఎన్.విక్రమ్ సాగర్, టి. సుబ్రహ్మణ్యం, సి. మంజునాథ్, ఎల్. పరమేష్, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

## అశోక్‌కుమార్‌కు కవితా పురస్కారం

నందలూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

నందలూరుకు చెందిన గణిత ఉపాధ్యాయుడు, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కవి అల్లం అశోక్‌కుమార్ శ్రీకృష్ణ దేవరాయల కవితా పురస్కారం అందుకున్నారు. సోమవారం శ్రీ కృష్ణ దేవరాయల 555వ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి మఠంలోని అచలా



నంద స్వామి ఆశ్రమంలో ఈ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం అశోక్ కుమార్ "మళ్లీ జన్మించవయ్యా - శ్రీ కృష్ణ దేవరాయా" అనే శీర్షికతో వచన కవితను రచించి కవితా గానం చేసి సభికుల ప్రశంసలు అందుకున్నారు. అనంతరం అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి, మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి, కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, పోతనా సాహిత్య పీఠం అధ్యక్షుడు పసుపులేటి శివ శంకర్, తెలుగు కళా వేదిక అధ్యక్షురాలు డాక్టర్ కోడూరు సుమన శ్రీ పాల్గొని అశోక్ కుమార్ ను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పాటు పురస్కారం అందజేశారు.

## అగస్తీశ్వర స్వామిని దర్శించుకున్న దేశం నేత మధు

పుంగనూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రసిద్ధశ్రీ అగస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు టిడిపి నాయకుడు వై మధుసూదన్ నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



కార్యక్రమంలో శ్రీనివాసులు నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, జంపాల మోహన్ నాయుడు, పెద్ద రెడ్డప్ప, మనోజ్, సందీప్, గంగరాజు, అనిల్ రాయల్, మనోహర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నందలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం ఉచిత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ 1 నాగయ్య, ఎంఈఓ 2 అనంత కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథలు, హెచ్ఐవీ బాధితులు, ఎస్సీ ,ఎస్టీ వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఓసి లు అర్హులన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి మార్చి 10 వ తేదీ వరకు ఆయా సచివాలయాల్లో లేదా, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన వారిని రాష్ట్రస్థాయిలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారన్నారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4258599 సంప్రదించాలని సూచించారు.

## రోడ్లు విస్తరణకు ఆర్అండ్‌బి కసరత్తు

సుండుపల్లి, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :

మండల కేంద్రంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియను ఆర్అండ్‌బి అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, గ్రామ అధికారుల



తో పాటు సర్వేయర్లు పాల్గొని భూముల కొలతలు చేపట్టారు. రహదారి విస్తరణ మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా ఆక్రమించిన భూములను గుర్తించి, నోటీసులు జారీ చేసి, చట్టపరమైన విధానాల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని ఆర్అండ్‌బి అధికారులు పేర్కొన్నారు. ఈ చర్యలతో రహదారి విస్తరణకు వీలు కలిగి, ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు నాయకులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలని వినతి

నందలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

నందలూరు రైల్వే స్టేషన్‌లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ముంబై-చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యుడు రాచూరి మురళి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ కొట్ల ఉదయ్, చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి ఏ. శ్రీధర్లను సికింద్రాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. నందలూరు నుంచి హైదరాబాద్, చెన్నై నగరాలకు వెళ్లే



విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అధికారులకు వివరించారు. ఈ అంశాన్ని రైల్వే బోర్డు సమావేశంలో ప్రతిపాదించామని, త్వరలో జరిగే ఉన్నతస్థాయి సమావేశంలో ప్రస్తావించి స్టాపింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు మురళి తెలిపారు.

## సబ్సిడీపై ఫ్రూట్ కవర్లు పంపిణీ

పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

మామిడి రైతులకు 50 శాతం రాయితీతో ఫ్రూట్ కవర్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఉద్యానశాఖ అధికారి సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో రైతులకు సబ్సిడీతో ఫ్రూట్కవర్లు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు ఒక హెక్టారుకు 15 వేల కవర్లు చొప్పున గరిష్టంగా రెండు ఎకరాలకు 50 శాతం సబ్సిడీతో కవర్లు ఇస్తామని తెలిపారు. పీలేరు. కలికిరి, కేవీపల్లె, కలకడ మండలాలకు చెందిన ఫ్రూట్ కవర్లు


కవర్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

కావల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్పోర్టు సైజు ఫోటోతో పీలేరు ఉద్యానశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మామిడి ఫ్రూట్ కవర్లు తొడగడం ద్వారా చీడపీడల నుంచి రక్షణగా ఉంటాయన్నారు. ఎండ వేడితో కాలిన మచ్చలు తగ్గుతాయని, మంచి క్వాలిటీ, రంగులో పండ్లు ఉంటాయని తెలిపారు. దుమ్ము నుంచి, పక్షుల నుంచి రక్షణ ఉంటుందని, గాలికి కాయలు రాలకుండా ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జూద గృహంపై పోలీసుల దాడి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ః

మండల కేంద్రానికి సమీపంలోని శ్రీనివాసకాలనీలో ఓ ఇంటిలో జరుగుతున్న జూదంపై ఎస్సై టి అనిల్ కుమార్ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుండి రూ 46,170



సొమ్ముతోపాటు మూడు ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు విలేకరులకు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉపేక్షించేది లేదని ఎక్కడైనా జూదం, కోడి పందాలు, నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై తెలిపారు.

## గడ్డిమందు తాగి గొర్రెలకాపరి ఆత్మహత్యాయత్నం

మొలకలచెరువు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

పెద్దతిప్పసముద్రం మండలంలోని కాట్నగల్లు పంచాయతీ కాకిమారిపల్లెకు చెందిన గొర్రెల కాపరి గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబీకులు గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి .కాకిమారిపల్లెకు చెందిన జీక శ్రీనివాసులు(40) గొర్రెలు మేపుతూ జీవనం సాగించేవాడన్నారు. కంటి చూపు తగ్గడం తో గొర్రెలను కుటుంబీకులు అమ్మివేశారన్నారు. మరోమారు బుధవారం గొర్రెలు మేపడానికి వెళ్లిన శ్రీనివాసులు కు గొర్రెలు మందలో నుండి తప్పిపోయాయని గ్రహించి మనస్తాపం చెందాడన్నారు. గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలో పడిఉండటం గమనించిన సమీప పొలాల రైతులు కుటుంబీకులకు సమాచారమందించడం తో బి .కొత్త కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారన్నారు.

## సమస్యలపై ధ్వజమెత్తిన ప్రజా ప్రతినిధులు

సిద్ధవటం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. మండలకేంద్రమైన సిద్ధవటంలోని మండల ప్రజాపరిషత్ సభా భవనంలో బుధవారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరిగింది. మండల సర్వసభ్య సమా



వేశానికి రెవిన్యూ అధికారులు పి.కొత్తపల్లి వైద్యాధికారి గైర్హాజరు పట్ల ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులను అంగన్వాడి కేంద్రాలలో ఉన్నట్లు చూపుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పలుమార్లు మాధవరం గ్రామం పార్వతీపురం గుడి వెనకాల నుంచి ప్రధాన మంచినీటి పైపు ట్యాంక్ లోకి త్రాగునీరు పోకుండా అక్కడున్న గ్రామస్తులు త్రాగునీరు తిప్పుకుంటున్నారని ఆరోపించారు. మండల సమావేశాలకు తరచూ రెవెన్యూ అధికారి, పి.కొత్తపల్లి వైద్య అధికారి ఎందుకు రావడం లేదని సభ్యులు ఎంపీడీవోను నిలదీశారు. దీనిపై ఆమె స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జిరాంజీ పేరుగా ప్రభుత్వ మారుస్తున్నారని ఈ పేరుతో మార్చి నుండి, ఏప్రిల్ లో కానీ పని పథకం పుస్తకాలు మారుస్తారని అలాగే సంవత్సరానికి 125 రోజులు 10 దినాలు కల్పిస్తారని ఉపాధి ఏపీఓ నరసింహులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అతికారి మంజులమ్మ, దేరంగుల శివయ్య, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సర్పంచులు, నాగరాణి, ఈశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్, విద్యుత్ ఏఈ జయచంద్ర, పి.ఆర్ ఏఈ నాగరాజు, హౌసింగ్ ఏఈ చెన్నయ్య, వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, అసిస్టెంట్ సిడిపిఓ శోభారాణి, వైద్యాధికారి శివకుమార్, పశు వైద్యాధికారి శివ శంకర్, ఏపీఓ నరసింహులు, ఏపిఎం సుజాత ఈఓపిఆర్డి మెహతాబ్ యాస్మిన్ ఏఎస్ఐ సుబ్బరామచంద్ర, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారు

పోరుమామిళ్ల రూరల్, ఫ్రిబ్రవరి18 ప్రభాత వార్త:

పట్టణంలోని పద్మావతి కల్యాణ మండపంలో బుధవారం సాయిరాం జూనియర్ కళాశాల ఐదవ వార్షికోత్సవ వేడుకలను కరస్పాండెంట్ బోరెడ్డి కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థులు రాబోతున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఒక పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. మంచి ఫలితాలు సాధిస్తే చదివిన కళాశాలకు తల్లిదండ్రులకు, బద్వేల్ నియోజకవర్గానికి మంచి పేరు వస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లాలంటే మొదటి అడుగు ఇంటర్మీడియట్ అన్నారు. కావున ప్రతి విద్యార్థి ఈ దశలో నిరక్ష్యం వహించకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. సాయిరాం కళాశాల యాజమాన్యం కూడా గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు మంచి విద్య బోధనతో పాటు క్రమశిక్షణ అందిస్తూ పట్టణంలోనే మంచి పేరు సంపాదించింది అన్నారు. ఇదే ఉత్సాహంతో కళాశాల ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.



## కాశీవిశ్వేరునికి ప్రత్యేక అభిషేకాలు

**చౌడేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**


విశేషాలంకరణలో స్వామి అమ్మవార్లు

చౌడేపల్లి పరిధిలోని చిన్న కొండామర్రి సమీపంలోగల విశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో బుధవారం ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఉదయాన్నే వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేక ప్రియుడు పరమ శివుడు, విశాలాక్షీలకు పంచామృతాభిషేకం, వివిధ జలాభిషేకాలు జరిగాయి. మహా శివరాత్రిని పురస్కరించుకొని జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్మాణదాత మనోహర్, ఆయన సోదరుడు ధనుంజయలచే భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆ ప్రాంతం శివనామస్మరణతో మార్మోగింది.

## పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



**మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఎపిసి) డా. నున్నా అనూరాధ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బసినికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బసినికొండ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారం (అల్పాహారం) అందించేందుకు విశ్రాంత ఉపాధ్యాయుడు గోపీనాథ్ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏపీసీ విద్యార్థుల పట్ల ఆయన చూపిన చొరవను అభినందించారు. ఇతర దాతలకు ఇది ఒక స్ఫూర్తిదాయకమైన చర్య అని కొనియాడారు. ఈ సందర్భంగా డా. నున్నా అనూరాధ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "విద్యాంజలి" పోర్టల్ గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యా నాణ్యత పెంపునకు విద్యాంజలి కార్యక్రమం ఉపయోగకరమన్నారు. దాతలు కేవలం ఆర్థికంగానే కాకుండా, వస్తు రూపంలో లేదా తమకున్న నైపుణ్యాలను విద్యార్థులకు బోధించడం ద్వారా కూడా సేవలు అందించవచ్చన్నారు. పబ్లిక్ పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని, అనవసరమైన ఆందోళనకు గురికావద్దని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రఘు, మధుసూదన, కరుణాకర్, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం



**బద్వేల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

స్థానిక తెలుగుగంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల నందు సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. విద్యార్థులు సుమారుగా 150కు పైగా గణితము, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టు నమూనాలను తయారు చేసుకొని వచ్చారు. ఆ ప్రాజెక్టులను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు సందర్శన నిమిత్తం చాలా చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాల గురించి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ఏజీయం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయవచ్చని తెలియజేశారు. ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇటువంటి అద్భుత అవకాశాలను వినియోగించుకొని తమ ప్రతిభను చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ స్వాతి, సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ సంతోష్, అకడామిక్ డీన్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ రఘు రామిరెడ్డి, పావని, రాజేశ్వరి, భారతి ఏఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త.**



ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి సుశాంత్ చదరంగం పోటీల్లో జిల్లా ఛాంపియన్‌గా నిలిచాడు. మంగళవారం మదనపల్లెలోని విజయభారతి స్కూల్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చంద్రశేఖర్, ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, క్రీడాభారతి అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో శాప్ లీగ్ 2026 జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్15 కేటగిరీలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థి సుశాంత్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. జిల్లా ఛాంపియన్‌గా నిలిచిన సుశాంత్, ఈ నెల 21, 22 న జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సుశాంత్‌ను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్‌పర్సన్ అమృత, శ్రీదేవి, ప్రిన్సిపాల్ షహనాజ్ ఖాన్ అభినందించారు. విద్యార్థి సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమన్నారు.

## వైవీయూలో పోటాపోటీగా క్రీడా పోటీలు



**వైవీయూ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

యోగి వేమన విశ్వవిద్యాలయం, కళాశాల 21వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. విద్యార్థుల మధ్య జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ లైఫ్ సైన్సెస్ మ్యాథమాటిక్స్, కంప్యూటర్ సైన్సెస్ జరిగిన మ్యాచ్ లో మ్యాథమ్యాటిక్స్, కంప్యూటర్ విద్యార్థులు విజయం సాధించారు. నాన్ టీచింగ్ (పురుషుల)లో గ్రీన్ కింగ్స్ ఎలెవన్ వేమన వారియర్స్ జట్లకు మధ్య జరిగిన ఫైనల్స్ మ్యాచ్లో వేమన వారియర్స్ విజయం సాధించారు. గెలుపొందిన టీమ్స్‌ను ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, కళాశాలప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామవిద్యక్ష క్రీడాశాస్త్రాల విభాగాధిపతి రామసుబ్బారెడ్డి అభినందించారు.

## స్నుడుపల్లెమ్మ కు విగ్రహ ప్రతిష్ఠ..

**సుండుపల్లె, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :**

పీలేరు రహదారిలో పంచాయితీ కార్యాలయం సమీపంలో ఉన్న గ్రామదేవత చుండుపల్లెమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 20న యాగశాల ప్రవేశం, కలశస్థాపనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 21న పంచసూక్త పారాయణం, గ్రామోత్సవం, మహాస్నపనం నిర్వహిస్తారు. 22న యంత్రస్థాపన, అభిషేకం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

## మహిళల రక్షణపై అవగాహన ఎస్ఐ



**ముద్దనూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ సూచనల మేరకు స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డి బుధవారం నాడు మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన గంగాదేవి పల్లె గ్రామంలో మహిళల భద్రతపై సైబర్ నేరాలపై, రాబోవు పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎవరు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనాలని అవగాహన కల్పించారు. మహిళలు అత్యవసర సమయాలలో మహిళలు రక్షణ పొందుటకు వారి హక్కుగా భావించి రక్షణ కొరకు వినియోగించాల్సిన ఫోన్ నెంబర్లను తెలియజేశారు. అత్యవసర సమయంలో 112, చిన్నపిల్లల రక్షణ 1098, గృహహింస 181, మహిళా వేధింపులు 1091, సైబర్ నేరాల 1930 తమ మొబైల్స్ నుంచి ఉచితంగా పై నెంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాళీశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదానం

**రామసముద్రం పిబ్రవరి 18ప్రభాత వార్త**

మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో కొండ పై కొలువైన వాళీశ్వర స్వామి ఉత్సవాలు సందర్భంగా శ్రీ రాములు పల్లె గ్రామానికి చెందిన వెంకటప్ప రామలక్ష్మమ్మ, వీరి కుమారులు కృష్ణ మూర్తి, శోభ, ప్రశాంత్, లక్కీ అన్న దానం నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమానికి మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటప్ప, కృష్ణ మూర్తి మాట్లాడుతూ తమకుల దైవం వాళీశ్వర స్వామి వారికి మహాశివరాత్రి పురస్కరించుకొని క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్న దానం నిర్వహించడం ఆనయితీగా వస్తుందని, గత 5ఏళ్ల నుంచి ఆలయం వద్ద భక్తులకు ఉచితంగా అన్న దానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలిరెడ్డి, రెడ్డి శేఖర్, సి హెచ్ మంజునాథ్, మునివెంకటప్ప, వెంకటప్ప కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అభివృద్ధి పథకాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**మదనపల్లి, ఫిబ్రవరి 18 : ప్రభాతవార్త**


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రభుత్వం అభివృద్ధి పథకాలు, నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి పీలేరు ఆర్డీఓ, తహశీల్దార్లు, ఏడి సర్వే, డిపిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, డిఎల్‌పిఓ, డిఎల్‌డివో, డిఎవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మరియు మండ సర్వేయర్లు, ఏడిఏలు, ఎంఏఓలతో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులతో పిపిబిల పంపిణీ, మొబైల్ యాప్‌లో డ్రాఫ్ట్ పిపిబిల ఈ కేవైసీ పంపిణీ, ఇతరులు, భూసేకరణ, భూమి పరాయీకరణ పెండింగ్ సమస్యలు, అందరికీ గృహనిర్మాణం ఖాళీ ప్లాట్ల నవీకరణ, ఇంటి స్థల దరఖాస్తు స్థితి, ఎఫ్. లైన్ దరఖాస్తులు, లావాదేవీ కోసం దిద్దుబాటు, మ్యుటేషన్ కోసం ఉత్పరివర్తనలు, రీసర్వే దశ 2, 3, స్వామిత్వ, పిజిఆర్ఎస్ ఆడిట్, డిస్పోజల్లు, తదితర అంశాలపై డిఆర్ఓ మధుసూదన్ రావుతో కలిసి జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న ఎంఎస్ఎం ఈ పార్కులు, పర్యాటక సంబంధిత ప్రధాన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే కు సంబంధించిన రెండవ దశ, మూడవ దశ పనులను జాయింట్ ఎల్‌పిఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పిజిఆర్ఎస్ సంబంధిత అర్జీలను అర్జీ దారునితో సంప్రదించి వారితో మాట్లాడి నాణ్యతతో సరైన ఎండార్స్మెంట్ చేస్తూ పరిష్కరించాలని అన్నారు. ఈ అంశానికి సంబంధించి ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ ఎన్టీఆర్ హౌసింగ్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట బీమా ఇన్పుట్ సబ్సిడీ పంట నష్ట పరిహారం వంటి ప్రయోజనాలు అందించడానికి ఇక్రాప్ ల్యాండ్ పార్శిల్ బుకింగ్ పథకాన్ని ప్రవేశపెట్టిందని నిర్దేశించిన గడువు లోపల లక్ష్యాన్ని చేరుకునే విధంగా రెవెన్యూ, వ్యవసాయ శాఖ సమన్వయం చేసుకొని పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, డిపిఓ రాధమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్. సి చంద్రశేఖర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలలో 18.72 లక్షల ఆదాయం

### ఆలయ ఈవో పి.సురేష్ కుమార్‌రెడ్డి

**రాజంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**


హుండీ సొమ్ము లెక్కిస్తున్న అధికారులు

ప్రముఖ పుణ్యక్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ.కామక్షి సమేత త్రెతేశ్వర స్వామి దేవస్థానానికి 18.72 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో పి సురేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు..హుండీ ద్వారా 4,51,234 రూపాయలు టికెట్ల ద్వారా 4,42,000, టెంకాయల అంగళ్ల ద్వారా 8,30,000, కళ్యాణ చదివింపులు ద్వారా1,48,830 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 18,72,074 రూపాయలు రాబడి వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షణాధికారి యస్.జనార్దన్, చైర్మన్ పూల నాగమణి, ధర్మకర్త కె. రమేష్, మాజీ చైర్మన్ పూల నరసింహులు, పంచాయతీ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, మన్నూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ అయిన డి. ఈశ్వర్ రెడ్డి, ఆర్.చంద్రశేఖర్ రాజు, టి రవి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది జి.ఈశ్వర్, యస్.అహమద్, గిరి ప్రదక్షిణ అధ్యక్షులు సిద్ధ లింగరెడ్డి, సభ్యులు రెడ్డయ్యరెడ్డి, అర్చకులు అనిల్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలి

### ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్

**మదనపల్లె, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

బిటెక్ విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో ఇంటర్న్షిప్ అవేర్‌నెస్ క్యాంపు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఇన్నోవేషన్ అండ్ రీచర్చ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని ఈడిసెల్, సిఎస్ఈ ఎవన్ విభాగం స్టార్టఆఫ్ కల్చరల్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్, ప్రాజెక్టులు రియల్‌టైమ్ ప్లాబ్ సాలువ కొరకు దృష్టి పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ ఇండ్రస్టీ ఎక్స్‌పోర్ట్‌తో అనుభందం కలిగి ఉండడం వల్ల విద్యార్థులకు అవకాశం పెరుగుతాయని చెప్పారు. హైదరాబాద్‌కు చెందిన మరో ముఖ్య అతిథి వివిఎస్.కళ్యాణ్‌కుమార్ ఎంఎస్ఎంఈ పాత్రను వివరించారు. ఇంటర్నషిప్ అవకాశాలు, సవాలు, ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థులు సొంత వ్యాపారాలు ప్రారంభించానికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అరుణ్‌సింగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై స్పందించిన తహసిల్దార్

**పీలేరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని జాండ్ల పంచాయతీ ఆవులయ్యగారిపల్లెలో భూముల రీసర్వేపై వచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేలో ఏవైనా తేడాలు ఉంటే క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి సరి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మ్యుటేషన్ కు సంబంధించి భూములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మురగయ్య, వీఆర్వో హేమంత్ నాయక్, విలేజ్ సర్వేయర్ మహేష్ రైతులు పాల్గొన్నారు.


క్షేత్ర స్థాయిలో భూసమస్యలపై ఆరా తీస్తున్న తహశీల్దార్ శివకుమార్

## పూర్ణాహుతితో ముగిసిన మహాశివరాత్రి మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆధ్వర్యంలో ఈనెల 14 ప్రారంభమైన మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. బుధవారం ఉదయం వీరబ్రహ్మేంద్రస్వామి ఊరేగింపు లో వసంతోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు భక్తులు ఆ వసంతాన్ని తీసుకొని తమ షాపుల్లో తలపై చల్లుకున్నారు. మధ్యాహ్నం పూర్ణాహుతి లో మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు పాల్గొన్నారు. డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై శివప్రసాద్ ,పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలు నిర్వహించారు.

## దిన్నెపాటి గంగమ్మ తల్లికి ఎంపీ పూజలు



**పులివెందుల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

పట్టణంలోని కదిరి రోడ్డులో వెలసిన దిన్నెపాటి గంగమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన తిరునాలలో భాగంగా ఎద్దుల బండలాగుడు పోటీలను ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలను వీక్షించేందుకు పరిసర ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీకి బాజా బజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ఎంపీ తన పట్టణ నివాసంలో ప్రజలను కలుసుకున్నారు. పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుతో విన్నారు. ప్రజలు వినిపించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పలువురు వైసీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి ఎంపీ పరామర్శించారు.

## 10 లక్షలతో సిసి రోడ్లు

**దువ్వూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కాలగూడూరు గ్రామంలో సుమారు 10 లక్షలు రూపాయలతో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మండలానికి కోటి 66 లక్షల నిధులను కేటాయించారని ఆ నిధులలో భాగంగా ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులను మార్చి చివరిలోగా పూర్తి చేయ వలసి ఉందని అందువలన పనులను వేగవంతంగా చేసేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.



## 14వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్

### రాష్ట్ర జట్టుకు శివకోటి ఎంపిక

**నందలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**



ఉత్తరప్రదేశ్ లోని మీరట్ నగరంలో ఈనెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరగనున్న 14 వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు నందలూరు మండలానికి చెందిన అలుసూరి శివకోటి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ప్రకటన ద్వారా తెలిపింది. ఈ సందర్భంగా శివకోటి బుధవారం ఇక్కడి విలేకరుతో మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా గోపాలపట్నం లోని డి ఎస్ ఏ ఇండోర్ స్టేడియంలో జరిగిన పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, కడప జిల్లా తరపున జిల్లా పారా సిట్టింగ్ వాలీబాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి, ఆంధ్ర రాష్ట్ర జట్టు తరపున ఎంపికైనట్లు చెప్పారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకువస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా ఇటీవల ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను పారా సిట్టింగ్ వాలీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యకుడి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు శివకోటి తెలిపారు.

## విఎస్ ముక్తియార్ కి సన్మానం



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ;**

ది ప్రొద్దుటూరు స్వర్ణకారుల సంఘం వారు వి.ఎస్. ముక్తాయార్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అయిన సందర్భంగా బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వి.ఎస్. ముక్తియార్ కృతజ్ఞతలు తెలుపుతూ కేవలం షేక్ లకు మాత్రమే కాకుండా అందరిని తోడ్పాటుగా ఉంటానని తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్, వి.ఎస్ ముక్తియార్‌తో తనకున్న చిరకాల స్నేహం గురించి వివరించి ముక్తియార్‌కి స్వర్ణకారుల సాధకబాధలు తెలుసు కాబట్టి వారికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని సహకరిస్తూ ఉంటారని వివరించారు. అలాగే మరో గౌరవ అతిథి షరాబు వ్యాపారుల సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షుడు కొప్పర్తి మధుసూదన్ మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా అందరికీ అండగా ఉంటారని అందరికీ అవసరం వచ్చినప్పుడల్లా సహాయం చేయడానికి ముందు ఉండే వ్యక్తి ముక్తీయర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ది పొద్దుటూరు స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఉప్పలూరు ఇలియాస్ మాట్లాడుతూ కడప జిల్లాలోనే స్టేట్ చైర్మన్ పదవి వివరించిన మొదటి వ్యక్తి కాబట్టి వారికి ఎంతైనా గౌరవించుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ది పొద్దుటూరు స్వర్ణకారుల సంఘం సెక్రెటరీ భోగా బాల వీరయ్య, సెక్రెటరీ టి మోలాలి, గౌరవ అధ్యక్షులు ఎన్.ఎస్ మున్నా, అమీర్, కెఎంహెచ్ అధినేత మహబూబ్ హుస్సేన్, మరియు సంఘ సభ్యులు అనేకమంది స్వర్ణకారులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో గౌతం కళాశాల విద్యార్థి

**బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా ప్రకటించిన జేఈఈ మెయిన్స్-2026లో ప్రవేశ పరీక్ష-2026 మొదటి విడత ఫలితాల్లో బద్వేల్ గౌతం జూనియర్ కళాశాల విద్యార్థి సయ్యద్ ఎండి రాశాద్ 89.83శాతం శ్రేణి సాధించి ప్రతిభ చాటాడు. విద్యార్థి విజయంపై కళాశాల కరస్పాండెంట్ పి. సౌజన్య లక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్. రవికుమార్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థి కృషి ఫలితంగానే ఈ విజయాన్ని సాధించగలిగినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది.

## రబీ పొలం పిలుస్తోందిలో బాల గంగాధర్ రెడ్డి



**మైదుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని యాపరాలపల్లి, గొల్లపల్లి గ్రామాలలో రబీ పొలం పిలుస్తోంది కార్యక్రమం మైదుకూరు మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వరి, సజ్జ, మినుము, మొక్కజొన్న, పంటలో వచ్చే సమస్యలు మరియు ఆ గ్రామాల్లో సాగు చేసిన పంటల స్థితిగతుల గురించి రైతులతో ముచ్చటించారు. వరిలో చీడపీడల నివారణ గురించి రైతులకు వివరిస్తూ సుడి దోమ, ఆకుముడత, అగ్గితెగులు, మొక్కజొన్నలో ముఖ్యంగా కత్తెరపురుగు నివారణ, సజ్జ పంటలో కాటుక తెగులు, సజ్జ పంట, కంకులపై తేనె వంటి పదార్థం ఏర్పడి, గింజలు నల్లగా మారుతాయి, తుప్పు తెగులు ఆకులపై ఎర్రటి లేదా గోధుమ రంగు చుక్కలు కనిపిస్తాయు బ్లాస్ట్ తెగులు ఆకులపై కంటి ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, వీటిపై నివారణకు పలు సూచనలు చేసి పైర్లకు పిచ్చిగారి చేయాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి గుర్రప్ప మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు గురించి పట్టుపురుగుల పెంపకం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం ఏఓ ఆధ్వర్యంలో పంట పొలాలను సందర్శించి వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మైదుకూరు మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి, సెరికల్చర్ అధికారి గుర్రప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సొంత భవనాలు సమకూర్చాలి

**పీలేరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



ప్రభుత్వేతర భవనాల్లో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయ్యాల శాశ్వత భవనాలు సమకూర్చాలని, పీలేరు నియోజకవర్గంలోని కలికిరి, వాల్మీకి పురం ప్రభుత్వ ఆసుపత్రులు 100 పడకల స్థాయికి మార్పు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, పీలేరు, కలకడ, గుఱ్ఱంకొండ, మండలాల్లో 2012లో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని, ఈ మూడు చోట్ల 786 మంది విద్యార్థినులు చదువు కుంటున్నారని, ఈ గురుకులాలు ప్రభుత్వేతర భవనాల్లో నడుపుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి స్థిరమైన భవనాలు నిర్మించడానికి అనుమతులివ్వాలని అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామ కృష్ణ రాజుకు విన్నవించు కున్నారు. ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్ శాశ్వత భవనాల కోసం మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం కూడా ఇచ్చానని తెలియజేశారు. రోగులకు మెరుగైన చికిత్స అందించడానికి కలికిరిలోని 30పడకల ఆసుపత్రి, వాల్మీకిపురం పట్టణాలలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రులను వంద పడకల ఆసుపత్రులుగా అభివృద్ధి పరచడానికి అనుమతులు కల్పించాలని కోరారు. అభివృద్ధి కోసం పాటుపడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.